వచ్చే సంచికనుంచీ

# సెక్రెటరీ

అనే సీరియల్ కథ

ప్రారంభమవుతుంది

**తప్పక చదవండి**

అదిరాసినవారు

**యద్దనపూడి సులోచనారాణిగారు**

పోలేదు. నన్ను దారిలో ఎదురైనా చూసి. నప్పుడల్లా ఏడుస్తూ, నాకుమెటికలువిరుస్తూం టుంది. దాని గోడు చూడలేక మొన్నొక్క చోట ఐదురూపాయలు అప్పుచేసి దాని ముఖాన పారేశా. అది ఆ డబ్బు వసూలు చేసుకోవడం కోసమే ఇంతకాలం కొన ఊపిరితో ఉండి ఉండాలి. ఈపాటికి చచ్చి ఉంటుందేమో కూడానూ. స్త్రీ హత్య దోష మొకటి నా మెడకు ఎక్కడ చుట్టుకుందో నని ఇప్పుడు భయంగా ఉంది."

నవ్వు ఆపుకోడానికి ప్రయత్నిస్తూ "నీకూ పాపపుణ్యభీతి ఉందన్నమాట? ఒరేయ్ మిత్రమా! ఇకనైనా నా మాటవిని, అప్పులు చేయడం మానెయ్యరా. అరువు పుచ్చుకునే టప్పుడు బాగానే ఉంటుంది కాని, అది తీర్చే టప్పుడే తలప్రాణం:తోకకు వస్తూంటుం దిరా...." అని హితబోధ చేయబోయాను.

"నా కెందుకయ్యా ఆ దిగులు? నాకు అరువిచ్చినవాళ్ళకే ఆ భయమేదో ఉండాలి కాని - నాకేం? నాకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించేవాళ్ళ ఈ లోకంలో ఎవరైనా ఉన్నారాఅంటే ఆ అప్పులవాళ్ళే. నేను ఆ బాకీలు తీర్చేవరకు వాళ్ళలా నా శ్రేయస్సు కోరక తప్పదుకదా? ఇంతకీ ఆర్థిక శాస్త్రంలో ముఖ్యమైన అంశం ఏమిటయ్యా? మన రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వద్దనించి ఋణాలు పుచ్చుకుం టూంటే, కేంద్రప్రభుత్వం ఏ పరదేశం నించో అప్పు పుచ్చుకుంటోంది. ఆ పర దేశం ప్రపంచబాంకినించి ఋణం పుచ్చు కుంటోంది. ఇదంతా ఒక వలయంలాంటిది నాయనా! ప్రజాప్రభుత్వంలో ఒక ప్రజ నైన నేను అప్పులుచేయడంలో తప్పే ముంది భాయీ!" అని హేళనగా నవ్వుతూ అప్పులరాజు చివాలున గొడుగుతో తన ముఖాన్ని కప్పేసుకున్నాడు.

బరువుగా ఒక్క నిట్టూర్పు విడిచాను.

□□□



"ఒక ఊళ్ళో ఇద్దరు జడ్జిలుండేవారట. ఒకానొక రోజు పెద్ద జడ్జిగారు బజారునుండి కారు నడుపుకుంటూ వస్తున్నారు. అదే సమయానికి చిన్న జడ్జిగారూ ఆ రోడ్డు వెంబడి కారుమీద సినిమాకు వెళుతున్నారు. ఇద్దరి కార్లూ ఢీకొన్నాయి.

మరునటిరోజు పొ. ద్దున్నే జడ్జిలిద్దరూ వెళ్ళి జడ్జిగారి స్థానంలో కూర్చోగా చిన్న కోర్టుకువెళ్ళారట. ముందస్తుగా పెద్ద జడ్జి జడ్జి బోనులో నిలబడ్డారు.

# ఓండ్రపెట్టిన వార్డెను కథ

వాకాటి పాండురంగరావ్



పెద్దజడ్జి: ఓ బోనులోని ముద్దాయీ! నువ్వు నిన్న సాయంకాలం 5-40 గంటలకు పార్క్‌రోడ్‌మీద నీ కారు నింకో పెద్ద మనిషి కారుకు గుద్దించావా, లేదా?

చిన్నజడ్జి: అవునండి.

పె. జ.: నేరం ఒప్పుకుంటున్నావా?

చి. జ.: ఒప్పుకుంటానండి.

పె. జ.: అయితే నీకు అయిదు రూపాయల జరిమానా వేశాను ఫో! ఇహనుంచి ఇలాటి పనులు చెయ్యకు.

సరే. ఆతర్వాత చిన్నాయన వెళ్ళి జడ్జిగారి స్థానాన్ని అలంకరించగా పెద్ద జడ్జిగారు బోను నలంకరించారు.

చి. జ.: ఏంవోయ్ .... గోపాల్రావ్! నిన్న సాయంకాలం 5 గంటల 40 నిముషాలకు ఇంకో చిన్న మనిషి కారుకు నీ కారుని గుద్దించావని ఒప్పుకుంటున్నావా?

పె. జ.: సరేనండి....

చి. జ.: ఇదిగో సుందర్రావ్! కోర్టులో అల్లాటివేమీ కుదరవు. స్పష్టంగా—"ఒప్పుకుంటున్నానండి!" అనాలి.

పె. జ.: సరే! ఒప్పుకుంటున్నానండి!

చి. జ.: ఒప్పుకుంటున్నావా! హుం! దేశం ఏమయిపోతున్నదో బోధపడ్డంలేదు. ఈ కారు ప్రమాదాల గురించి వింటుంటే నాకు ఒళ్ళు రవ రవ మండిపోతూంది. ఇవాళ పొద్దున్నలేచి అప్పుడే ఈ కోర్టులో రెండు కారుల ప్రమాదాల కేసులూ.... హున్నా! ఈ ధోరణిగనక అదుపులోపెట్టకపోతే ఇంకేవన్నా వుందీ! ఇదిగో చూడు వెంకట్రావ్! నీకు 100 రూపాయలు జరిమానా వేస్తున్నా. మళ్ళీ గనక వచ్చావో...."

—పైన చెప్పిన జోకు కథ చదివి పకపకా నవ్వసాగారు బలభద్రంగారు. ఆయన చేతిలోని పుస్తకం క్రింద పడిపోయింది. కళ్ళెంబడి నీళ్ళొచ్చాయి. కడుప్పట్టుకుని హమ్మయ్య అనుకున్నారు. కాస్త సర్దుకున్నారు. మళ్ళా ఇంతలో ఆ జోకు జోకంతా గుర్తుకొచ్చి ఫెళ్ళున నవ్వులో పడిపోయారు.

ఆ ప్రక్కగదిలో గీత చదువుకుంటున్న అన్నపూర్ణమ్మగారీ కోలాహలమంతా విని అటొచ్చింది.

"ఏవండోయ్!....అయ్యో! మిమ్మల్నే! పొద్దున్నే లేచి ఏవిటా పక పకలు.... బాబిగాడు లేవడూ—" అందావిడ.

కనుబొమలు ముడిచారు బలభద్రం".... బాబిగాడా....ఎవడు వాడూ...."

"ఆ! సోద్యం లెద్దురూ....మనవడ్ని మరిచిపోయినట్టూ—"

"ఓహో బా....బి....గా....డా...." అని మళ్ళీ జోకుని తలుచుకుని నవ్వుతూ నవ్వుతూ — కడుపు నొక్కుకుంటూ.... "అమ్మయ్య....కేసులే!" అన్నారాయన ఆయాసంతో.

"క్హేసులా!!"

"కాదే బాబూ జోకులు, జోకులు!" అని వత్తి పలికారాయన.

"హయ్యోరామా! పొద్దున్న లేవగానే ఇదేం ధోరణండీ....వుండండి వస్తా.... నొసట యింత విభూతి పెట్టనివ్వండీ—!" అని ఆమె లోపలికి వెళ్ళబోతుంటే నవ్వుతో నీరసం వచ్చిన బలభద్రం అరిచారు.... "అవి కేసులూ కావు, జోకులే జోకులు! ఆ పుస్తకంలో....''



ముక్కు మీద వేలేసుకుంది అన్నపూర్ణమ్మ.

"ఈ అందానికి నలభైఏళ్లా?'' అని ఆశ్చరపోయారు బలభద్రం.

"చూచింది చాల్లెండి! మీరు లేచి మేడమీదకెళితే ;వెంకటయ్య ఈగది చిమ్ముతాడు—'' అంది అన్నపూర్ణమ్మ.

ఆయన మేడమెట్లు యెక్కుతుండగా ఆమె అడిగింది! "రాత్రి ఏదో జడ్జిమెంటు రాయాలన్నారు....రాశారా....''

"ఆ!'' అని జోకుల పుస్తకంలో యింకోపేజీ తీసి చూస్తూ మెల్లెక్కసాగారు బలభద్రం.

మేడమీద ఈజీచేరులో మేనువాల్చారు....

• • •

....ఏతద్ బలభద్రంగారి ముందు కోర్టులో ఒక కేసు దాఖలయింది.

తనముందున్న ఆకేసుని జాగ్రత్తగా చదివారాయన. కళ్ళజోడు తీసి తుడిచి మళ్ళీ పెట్టుకున్నారు. ఇంకోసారి చదువుకున్నారు.

"శ్రీశ్రీశ్రీ సర్కారు వారికిన్నీ ''సామ్రాజ్యం'' అన్న గార్దభానికీ మధ్య గల తగాదా ఏమనగా—

ప్రణాళికాపురం గ్రామస్తుడూ, వృత్తిరీత్యా రజకుడూ అయిన అరువుబట్టల రాజరాజయ్య తన గార్దభం సామ్రాజ్యాన్ని — దుందుభి నామ సంవత్సరం ఆషాఢ బహుళ నవమీ శనివారంనాడు సంతకు తీసుకువెళ్ళనపుడు. సదరు సామ్రాజ్యం తన రెండు వెనక కాళ్ళతోనూ, అరివరపు జోగయ్య పదేళ్ళ కుమారుడు బంగారయ్యని తన్నగా, సదరు దెబ్బల ఫలితంగా సదరు బంగారయ్య స్వర్గస్థుడయినాడు. ఇట్లు బాధ్యతలేకుండా బహిరంగస్థలంలో తనగార్దభాన్ని విడిచిపెట్టి, ఒక భావి భారతపౌరుడి మరణానికి కారకుడయిన రాజరాజయ్య ఫలానాకోడ్‌లో ఫలానా ఫలానా సెక్షన్లను అతిక్రమించాడు. కోర్టువారు ఇది గమనించవలెను."

— ఇదన్నమాట కథా సంగ్రహం అనుకున్నారు జడ్జిగారు. ఇంతలో ఆ ఇద్దరు జడ్జీల కథ గుర్తుకొచ్చింది. నవ్వురాబోతే - "ష్! ఇది కోర్టు!" అని దాన్ని మందలించారు. టేబిలుమీద చప్పుడుచేశారు.

కోర్టు నిశ్శబ్దమయింది.

జడ్జిగారు తల ఆడించారు. కేసు విచారణ మొదలయింది.

సర్కారువారి తరపున ప్రాసిక్యూటరు శ్రీ కుంభవర్షం పద్రాావుగారు కూలంకషంగా తమ కేసుని విడమరిచారు. కేక వేయాల్సినచోట గావుకేకలెట్టారు. టేబిల్పై కొట్టవలసినప్పుడు బద్దలుకొట్టినంతపన్జేశారు. ఆఖరికి తమ వాదాన్ని ముగిస్తూ ఇలా



ఎప్పుడూ విఫలం కాకుండా వుంటానికి ఒకమార్గం: అసలు ప్రయత్నం చెయ్యకు.

అన్నారు— "కనుక యువరానర్....ఇట్లా అడ్డమైన గాడిదలన్నీ రోడ్డు మీద అడ్డదిడ్డంగా తిరుగుతుంటే శాంతి భద్రతలు ఏమయిపోతాయో ఆలోచించండి." అందుచేత అబాధ్యుడయిన శ్రీ అరువుబట్టల రాజరాజయ్యకు రెండు నాలుగుల - ఎనిమిది ఏళ్ళ—"

"అబాధ్యుడు అన్న పదం లేదోయ్ పద్రాలావ్ !" అని మందలించారు జడ్జిగారు.

"ఎక్స్‌క్యూజ్‌మి యువరానర్ ! బాధ్యతా రహితుడయిన శ్రీ అరువుబట్టల రాజయ్యకు ఎనిమిది సంవత్సరాల కారాగార శిక్ష విధించి. సామ్రాజ్యాన్ని పిల్లగాడిదల దృవీకృత పాఠశాలకు పంపమని కోరుతున్నాము."అని కూచున్నారు. పద్రాలావు.

కోర్టులో చప్పట్లు చెలరేగాయి.

శబ్దాన్ని అణిచి అడిగారు జడ్జి - "ఏం వోయ్, పదాలూ ! ఇందాకా 'ధృవీకృత పాఠశాల' అన్నావూ - అంటే ఏమిటీ ?"

"అంటే సర్టిఫైడ్ స్కూల్ అని అర్థం యువరానర్ !"

"థాంక్యూ !"

ఆ తర్వాత, ముద్దాయి అరువుబట్టల రాజరాజయ్య బోనులోకొచ్చి నిల్చున్నాడు. తలపాగ సర్దుకున్నాడు.

తన కేసేదో తానే చూచుకుంటానన్నాడు అప్పలు ముందర తనపేరు ఏ. బి. ఆర్. రాజయ్య అనీ, సర్కారువారు ఫిర్యాదు పత్రికలో తన పొడిఅక్షరాల నిలా విప్పల

వజ్రోత్సవ సంచికల్లో

# నవ్వింది జాబిల్లి

కథ : రచయిత్రి

శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ



విడిగా విప్పిపారేసి, తన గుట్టునంతా రట్టు చేయడం తన వ్యాపారానికే దెబ్బతీస్తుంది గనుక - తనకు శ్రీ జడ్జివారి ఇష్టంమేరకు నష్టపరిహారం ఇప్పించమని వేడుకున్నాడు.

ఇహ - ఆ దురదృష్ట దినాన తన సామ్రాజ్యం ఆవిధంగాఎందుకుచేసిందంటే-


"ఎందుకు సేసిందంటే దొరా, నే సెబుతా వినుకోండి....సాంతంగినుకోండి !.... మరి మరి గాడిదకు కాళ్ళెన్ని ?....అహ.... కాళ్ళెన్ని—అని ?" అని రాజయ్య జడ్జిగారి వైపు మరియు కోర్టువైపు చూశాడు. సమాధానం ఏమీ రాలేదు. అంచేత ఈ గాఢమైన సాంకేతిక విషయాన్ని సోదాహరణంగా వివరించబూనినవాడయి—తన ఎడమచేతిని గాలిలో బోర్లించి...."ఇది గాడిదనుకోండి!" అని చూపించాడు. బోర్లించిన ఎడమ చేతి వేళ్ళని కుడిచేత్తో చూపిస్తూ-" ఇది గాడిదైతే దీని కిట్టాగు ముందరకాడ రెండూ యెనకాలరెండూ మొత్తవు నాల్గుంటాయి కాళ్ళు !...." అంటుండగా—

"ష్ ! అనవసరప్రసంగం ! ముద్దాయి నేరాన్ని ఒప్పుకుంటున్నాడా, లేదా ?" అన్నాడు జడ్జి.

"ఏలినోరు అట్టంటే ఎట్టగ్గండి ! నేరవు ఎట్టాప్పుకుంటా అని, అందుకనే గందండి యివరాల్సెప్పడం."

"సంగ్రహంగా చెప్పాలి !—అంతే కాని...."

"సర్లెండి ! సర్లెండి ! గట్టయితే ఇనుకోండి.—ఓటి. మా సావ్‌రాజ్జెవ్‌శానా మంచిది. అట్టాంటిది ఆ బుడతోణ్ణి ఎందు కట్టా తన్నిందా ? దాని కొక్కొవొచ్చింది గనకా—దాని కోపమెందుకురావాలీ అంటరు



సారస్వతంలో సుఖాంతం : అరువిచ్చిన పుస్తకం తిరిగివచ్చుట.

మీరు ...ఎందుకొచ్చిందంటే, ఆ చిన్నోడు ఇనుపకమ్మితో సోవ్‌రాజ్జెన్నదే పనిగ పొడిసిందు గనక....ఆ ద్గదీ....తెలిసొచ్చిందా తవరికి ? అట్లాంటప్పుడు తన్నుతాను రచ్చించుకోవడానికని తన్నింది సాగ్‌రాజ్జెవ్....మన్ని గనక కమ్మిలెట్టి పొడిత్తే మనం నాలుగుతకవాఅంట_"

"ఇంతకూ ఆ గాడిద ఆత్మరక్షణకోసం తన్నిందటావు. అంతేనా ?" అని అడిగారు జడ్జి.

"అంతేగ్గదండీ ! . అదేగన్క ముందెన్కలు సూడక తన్నేదయితే నాకిన్ని పళ్ళుండేవిటండీ.... ! ....అదట్టాగ్గుంచండి. దొరగారింకో అంశవు సూడాలె. ఈబూప్పె పంచంలరెంద్ర కాలమణుసులుందరు. సావ్‌రాజ్జెంలాటి నోర్లేని జీవాలంటే యిష్టమున్నోళ్ళు! గట్టా ఇష్టంలేనోళ్ళు....అంజేత యింధాక 'అడ్డగాడిది నిలుగాడిది' అని యాందేందో పలికెనో పెద్దమడిసి. ఆయన గన ఈరెండోరకం వాడా అని శంకగుందది....గన్క అవోటి గమనించుకోవాల ఏలినోరు....

"సరే సరే! ఆత్మరక్షణకోసం గాడిద తన్నిందయ్యా బావుంది. మరి యిందులో ఏ బాధ్యత లేదూ? అందుకు నిన్ను శిక్షించవద్దూ—''

అంతే! ప్రశాంతమయిన తటాకంలోకి రాయి విసిరినట్లయింది. అసలు రాజయ్య ధోరణే మారిపోయింది. 'అయ్య బాబోయ్ నాకు శిచ్చ!' అని కళ్ళ నీరెట్టుకున్నాడు. 'ఆ జెయిళ్ళలో వుండడం నాకు బొత్తిగా అలవాటు లేద్దొరా!.... మాయ్యావిడ్ని డిసి వుండలేన్దొరా...." అని భోరుమన్నాడు.

చివరకు, చాల ఆలోచించి జడ్జిగారు సామ్రాజ్యానికి రెండునెలల కారాగారశిక్ష విధించారు.

గాడిద ఎటూ పోతూంది గనక మరిందాక అడిగిన నష్టపరిహారవూ - అన్నాడు కన్నీళ్ళు తుడుచుకున్న రాజయ్య.

జడ్జిగారు ఉరిమిచూస్తే నోరు మూసుకున్నాడు.

కేసు ముగిసింది.

—పదకొండు రోజుల తర్వాత ద.మ. జిల్లా జైలువంటాయన భీమారావూ, ఆ జైలు పాకీవాడు నల్లయ్యా కలిసి తమ జీతాల్ని తక్షణం నెలకు ముప్పయి రూపాయల మేరకు హెచ్చించకపోతే పనిచెయ్యమని నోటీసిచ్చారు... ఆ గాడిద .... అబ్బబ్బ! అ దొచ్చినప్పటినుండి ఒకటే పని. ఒకటేపని - అని రాశాడు నల్లయ్య. దాని తిండ్లుమండా .. మనుషులయితే ఏదో ఇంత కాచిపోస్తే తాగుతారు....ఇదా.... బాబోయ్ నాచేతకాదు....అని గోలపెట్టాడు భీమారావు.

ఆ జాయింటు ప్రుత్తరాన్ని చూసిన ద. మ. జి. జైలువార్డెను తలనొప్పి ఎక్కువయింది.

ఆనరికే - జైలు జైలంతా ఛీ ఛీ కంపు! ఒకటే కంపు!! రాత్రంతా ప్రక్కగదిలో గాడిద ఓండ్రపెడుతుంటే నిద్ర ఎలాగ పోవడం - అని అజైలువాసులు అరవై ముగ్గురూ రాత్రింబగళ్లు అరవసాగారు. అక్కడితో మొదలయిన జైలువార్డెను తలనొప్పి నల్లయ్య భీమారావుల నోటీసుతో విజృంభించింది. అతనికి బుర్రలో వెయ్యి గాడిదలు గెంతినట్లయింది.

ఒకచేత్తో తలపట్టుకుని యింకోదాంతో 'మెమోరాండం' అనబడే మనవిపత్రం రాశాడు వార్డెను. పైకి పంపాడు.''ఆ గాడిదో, నేనో....ఎవ్వరో ఒక్కరే వుండాలిక్కడ....'' అంటూ ఘాటుగా రాశాడు.

వారం తర్వాత టెలిగ్రామువచ్చింది 'నీ నెంబరు....తారీకు....గల మెమో అయిదో కార్యదర్శిగారికెళ్ళింది. ఆర్డర్లు రావచ్చు. అందాకా మరి, నువ్వూ, గాడిదా (అదిలోపల, నువ్వు బయటా) అక్కడే వుండండి." అని వచ్చింది.

బావురుమన్నాడు వార్డెను. అరవైముగ్గురు జైలువాసులలో ముప్ఫైనలుగురు నిరాహార దీక్ష పూనారు. ఈలోగా ఓ విలేఖరి వచ్చి సామ్రాజ్యాన్ని ఫోటోతీసి పెద్దకథ రాశాడు. పరిస్థితి ముదిరిపోతున్నట్లనిపిస్తే, ఏమయితే అదే అయిందని ఎడాపెడా ఐక్యరాజ్య సమితికీ వాళ్ళకూ టెలిగ్రాములిచ్చాడు వార్డెను. టెలిఫోను పిలుపులు చేశాడు.



ఈ గాథంతా పేపర్లలో పేట్రేగిపోయింది.

ఉన్నట్లుండి—ఒక శనివారం మధ్యాహ్నం—పైనుంచి, బాలపైనుండి ఓకాగితం వచ్చింది.

"రెండునెలల శిక్షలో ఎటూ ఆరువారాలయిపోయింది గనుక, సత్ప్రవర్తన మేరకు సామ్రాజ్యాన్ని - తక్షణం విడుదల చేయవలసింది."

సంతోషంతో ఓండ్రపెట్టాడు వార్డెను!

....మేడమీద ఈజీచేరులో పడుకుని వున్న బలభద్రంగారు కళ్ళుమూసుకుని వున్నారు. జోకుల పుస్తకం క్రిందపడి వుంది.

పైకివచ్చిన అన్నపూర్ణమ్మ ఆయన్ను చూచి 'రాత్రి ఆ జడ్జిమెంటు రాయటానికని చాలసేపువరకు మేలుకున్నట్లున్నారు....' అనుకుంటూ పుస్తకాన్ని తీసి టేబిల్‌మీద పెట్టింది.

నిద్రలోనే పకాపకానవ్వారు బలభద్రం.

'ఇంకొక కేకేమో!' అనుకుంటూ మెట్లు దిగబోయింది అన్నపూర్ణమ్మ.... 'లేకపోతే జోరుకాబోలు' అని నవ్వుకుంది ఆవిడ. □□□

---

క్షౌరశాలలకు ప్రత్యేకం

## JANUARY 1965

| SUN | MON | TUE | WED | THU | FRI | SAT |
|---|---|---|---|---|---|---|
| 31 | | | | | 1 | 2 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 |
| 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 |